మంగళవారం
14 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:88
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamteludaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal


చమురు ధర
**150 డాలర్లకు చేరొచ్చు..!**




2 లో

పరిశ్రమల కోసం అటవీ

## చట్టాలను సరళీకరించండి

కేంద్ర బృందానికి సీఎం సూచన



అమరావతి : పరిశ్రమల ఏర్పాటును దృష్టిలో ఉంచుకుని అటవీ చట్టాలను సరళీకరించాలని కేంద్ర బృం దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పాండ్రీక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సచివాల యంలో ముఖ్యమంత్రి సోమ వారం సమావేశమైనారు. పరిశ్ర మల ఏర్పాటు, సులభతర అనుమతులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీ-రెగ్యులేషన్ ఫేజ్-2పై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం రూపొం దించిన విధానాన్ని సందీప్ పాండ్రీక్ తొలుత వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు భూములు ఇచ్చే సమయంలో అటవీ భూములు కూడా ఉరటాయని, వాటిని కేటాయించే సమయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతు న్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ భూముల విషయంలో చట్టాలను మరింతగా సరళీకరించాలని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబం ధించి ప్రస్తుతం 800కుపైగా నిబంధనలు ఉన్నాయని, వాటిని కనీసం వందకు తగ్గించేలా చూడాలని సూచించారు. అనుమతులు, లైసెన్స్‌లను సింగిల్ డిజిట్‌కే పరిమితం చేయాలని చెప్పారు. అలాగే అనుమతుల జారీ విషయంలో అక్రమాలు, వేధిరపులు లేకుండా థర్డ్ పార్టీ పరిశీలన ఉరడాలని స్పష్టం చేశారు. ఫైర్ సేఫ్టీకి సంబంధిరచి జాతీయ బిల్డిరగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనలను ఉంచా లన్నారు. ఒక సంస్థకు డబుల్ లైసెన్సిరగ్ అను మతుల విధానం స్థానంలో

వివరాలు2లో..

మహిళా రిజర్వేషన్ల


# బిల్లుతో నవశకం

- సరికొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో భారత్
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో సాకారం కాబోతున్నది
- 21వ శతాబ్దంలో ఇదే అతిపెద్ద నిర్ణయం
- రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ బిల్లుకు మద్దతు ఇవ్వాలి
- ఢిల్లీ 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' నుంచి ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ, : సరికొత్త చరిత్ర లిఖించేందుకు భారత్ అతిచేరువలో ఉందని, మహిళా రిజర్వేషన్ల బిల్లు ద్వారా దేశంలో నవ శకం ఆరంభం కాబోతున్నదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో దేశంలో తీసుకునే అతిపెద్ద నిర్ణయం ఇదేనని అభివర్ణించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సోమవారం నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్'లో ఆయన ప్రసంగించారు. ఈ నెల 16, 17, 18వ తేదీల్లో జరుగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తమ సంకల్పం సాకారం కాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యమిస్తుందని, నిర్మలా సీతారామన్‌తో పాటు ఇంకెందరో మహిళలు కేంద్ర మంత్రి పదవులు అలంకరించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర పతి నుంచి కేంద్ర

వివరాలు2లో..



## అమరావతి అజరామరం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్రకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాక్షి సంతకం చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాజధాని అమరావతి అని ఆంధ్రజాతి సగర్వంగా తల ఎత్తి చాటేలా చారిత్రక అమరావతి రాజధాని చట్టంపై సంతకం చేసినందుకు సోమవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మంత్రి లోకేష్, ఎన్‌డిఏ ఎంపిలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి చరిత్ర -- సంస్కృతి- రాజధానిలో పూర్తయిన నిర్మాణాలు, రైతుల ఉద్యమం, మాస్టర్ ప్లాన్ ప్రకారం మొత్తం నిర్మాణాలు పూర్తయితే రాజధాని అమరావతి ఎలా ఉంటుందో సూచించే ఊహా చిత్రాలు, పర్యావరణహిత నిర్మాణ విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజనతో రాష్ట్రం నష్ట పోయిందని, రాజధాని

వివరాలు2లో..

# పోర్టులపై పోరు



నౌకలను అడ్డుకుంటున్న అమెరికా బలగాలు
ఇది చట్ట విరుద్ధం : ఇరాన్
ఇటువైపు వస్తే నాశనమే : ట్రంప్
సంయమనం అవసరమన్న చైనా

వాషింగ్టన్, టెహరాన్ : పశ్చిమాసియాలో తాజా పరిణామాలు మరోసారి ప్రపంచ దేశాలను వణికిస్తున్నాయి. ఎప్పుడేం జరుగుతుందో తెలియని అనిశ్చితి నెలకొంది. అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం కావడం, మరోవైపు హోర్ముజ్‌ను ఎలాగైనా తమ అదుపులోకి తెచ్చుకుంటామని, అందుకోసం ఆ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ట్రంప్ అన్నంతపనిచేశారు. చర్చల ప్రక్రియకు ముందే హోర్ముజ్ జలసంధి వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న అమెరికన్ బలగాలు ట్రంప్ ఆదేశాల మేరకు దిగ్బంధనానికి దిగాయి. . భారత కాలమానం ప్రకారం రాత్రి 7.30గంటలకు ట్రంప్ పెట్టిన గడువు ముగిసింది. ఆ వెంటనే అమెరికన్ నౌకాదళం పెద్ద సంఖ్యలో రంగంకి దిగింది. ఇరాన్ పోర్టులకు వెళ్లి. వచ్చే అన్ని నౌకలను అడ్డుకోవడం ప్రారంభించింది. ఇరాన్‌తో సంబంధంలేని ఇతర దేశాల పోర్టుల్లోకి వెళ్లి వచ్చే నౌకలను ఆపబోమని, ఇరాన్ పోర్టు వైపు వెళ్లడానికి ప్రయత్నించినా, అక్కడ నుండి రావడానికి ప్రయత్నించినా అడ్డుకుంటామని అమెరికా నౌకాదళం ప్రకటించింది. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇరాన్ బలగాలు దీనిని చట్ట విరుద్ధమైన చర్యగా, సముద్రపు దొంగతనం కిందకు వస్తుందని ప్రకటించాయి. ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులో తాము అమలు చేస్తున్న దిగ్బంధనం వైపు ఇరాన్ నౌకలు, ఫాస్ట్ అటాక్ షిప్స్ వస్తే నాశనం చేస్తామని ప్రకటించారు. ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు ఇప్పటికే ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. మరోవైపు కాల్పుల విరమణ ఇంకా అమల్లో వుందని పాక్ ప్రధాని షెహబాజ్

వివరాలు2లో..

## దొడ్డిదారిన డీలిమిటేషన్

మహిళా కోటా బిల్లు ముసుగులో కేంద్రం కుట్ర
డీలిమిటేషన్‌కు రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలి
ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డంపెట్టుకుని ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటి డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును ఆమోదింపజేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోపించారు. ఆయా బిల్లులను విమర్శిస్తూ ఆమె రాసిన వ్యాసం సోమవారం ఓ ప్రముఖ పత్రికలో ప్రచురితమైంది. వ్యాసం ద్వారా ఆమె మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న

వివరాలు2లో..

అమర్‌నాథ్ యాత్ర

## 2026 తేదీలు విడుదల!

ఎప్పుడు ప్రారంభం రిజిస్ట్రేషన్ ఎలా చేయాలి
ఆగస్ట్ 28 ముగింపు, ఎల్లుండి నుంచి రిజిస్ట్రేషన్



శ్రీనగర్, ఏప్రిల్ 12: అమర్‌నాథ్ యాత్ర జూలై 23 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆదివారం జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. దక్షిణ కశ్మీర్‌లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్‌ను దర్శించుకునేందుకు ఏటా లక్షలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారు. 57 రోజులపాటు కొనసాగే ఈ యాత్ర ఆగస్ట్ 28తో ముగిస్తుంది. యాత్ర చేపట్టాలనుకునే భక్తులు ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్స్ చేసుకోవచు' జమ్మూకశ్మీర్, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్, ఎస్'తోపాటు

వివరాలు2లో..

## ఓటు హక్కుపై ఎన్నికల ఒత్తిడి ఉండకూడదు

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, : పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ ఓటర్ల జాబితా సవరణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో కొనసాగడం పౌరుల నిరంతర హక్కు అని ధర్మాసనం స్పష్టం చేసింది. కేవలం ఎన్నికలు జరుగుతున్నాయనే కారణంతో ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని పేర్కొంది. ఓటు హక్కు అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాదని, అది ఒక భావోద్వేగమని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్య న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్మాల్య బాగ్చీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగించడాన్ని సవాలు చేస్తూ కొందరు ఓటర్లు కోర్టును ఆశ్రయించారు. జాబితాలో పేర్ల నమోదుకు గడువును పెంచాలని కోరారు. ఎన్నికల సంఘం ఏప్రిల్ 9వ తేదీతో ఓటర్ల జాబితాను ఖరారు చేసింది. అప్పీళ్ల విచారణలో విజయం సాధిస్తే తమకు ఓటు వేసే అవకాశం ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా

వివరాలు2లో..

## ఉద్యోగుల పెన్షన్ దరఖాస్తులు మే నుంచి ఆన్‌లైన్‌లోనే




అమరావతి : వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఉద్యోగ విరమణ చేసిన వారు రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగులకు ఉద్యోగ విరమణ చేసే సమయంలో రిటైర్మెంట్ ప్రయోజనాలను పొందే ప్రక్రియను సులభతరం చేయడానికి నిధి పోర్టల్ ద్వారా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రాసెసింగ్ సిస్టమ్ (ఆర్‌బిపిఎస్) అమలు అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతానికి కొన్ని పేపర్ బేస్ పెన్షన్ దరఖాస్తులు ఇప్పటికే దాఖలై ఉన్నందున, వాటిని పరిశీలించేందుకు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా ఈ నెల 30 వరకు పేపర్ దరఖాస్తులను అంగీకరిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధిపతులు, సంబంధిత అధికారులు ఈ నెల 30వ తేదీ లోపు మిగిలిన పేపర్ దరఖాస్తులను సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అమరావతి అజరామరం

మొదటి పేజి తరువాయి

లేని రాష్ట్రంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. అమరావతికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కోట్లాది ప్రజల కోరిక అయిన అమరావతి చట్టం తన హయాంలో రూపొందడం సంతోషంగా ఉందని, రాష్ట్రంపై ప్రేమతో రాజధాని నిర్మాణం కోసం తమ భూమిని రైతులు ఇచ్చారని వారి త్యాగాలను రాష్ట్రపతి కొనియాడినట్లు మంత్రి లోకేష్ కార్యాలయం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, రాజధాని పనులు నిర్విఘ్నంగా కొనసాగాలని రాష్ట్రపతి ఆకాంక్షించారని తెలిపింది.

# దొడ్డిదారిన డీలిమిటేషన్

మొదటి పేజి తరువాయి

విధానాలను తప్పుబట్టారు. రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తున్నదని ఆమె ఆరోపించారు. దొడ్డిదారిన డీలిమిటేషన్ చేయడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్య పెంచేందుకు కేవలం అంకెలు, గణాంకాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం సరికాదని, రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం అంశాన్నీ పాటించేలా ప్రక్రియ జరగాలని పేర్కొన్నారు. కేవలం జనాభా ప్రతిపాదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే, ఇప్పటికే జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రం రాజకీయ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.

## చమురు ధర 150 డాలర్లకు చేరొచ్చు..!

వాషింగ్టన్ : అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. గత వారం కాల్పుల విరమణతో 100 డాలర్ల దిగువకు వచ్చిన బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర తాజాగా సోమవారం 8 శాతం పెరిగి 103 డాలర్లకు చేరింది. టెహ్రాన్‌కు అక్రమంగా టోల్ చెల్లించే నౌకలను అడ్డుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశ నౌకాదళాన్ని ఆదేశించగా.. సీజ్‌ఫైర్‌ను ఉల్లంఘించే సైనిక నౌకలను ఉపేక్షించబోమని ఇరాన్ హెచ్చరించింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో హార్ముజ్ జలసంధిని పూర్తిగా దిగ్బంధిస్తే చమురు ధరలు ఏకంగా 150 డాలర్లకు చేరవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హార్ముజ్ జలసంధి ద్వారా జరిగే రోజువారీ 12 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరాకు ఆటంకం కలిగితే ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం మార్కెట్ క్రూడ్ ధర 140 నుండి 150 డాలర్ల మధ్యకు చేరడం ఖాయమని ఓనిక్స్ క్యాపిటల్ గ్రూప్ మేనే జింగ్ డైరెక్టర్ జార్జ్ మోంటెపెక్ విశ్లేషించారు.

### అమర్‌నాథ్ యాత్ర
# 2026 తేదీలు విడుదల!

మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా ఉన్న 554 బ్యాంకు శాఖల్లో దరఖాస్తుదారులు ముందస్తుగా పేర్లను నమోదు చేసుకోవచ్చు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యత పద్ధతిని పాటించనున్నారు. బోర్డు నిబంధనల ప్రకారం 13ఏళ్ల వయసున్న పిల్లలను, 70 ఏళ్లకు పైబడిన వృద్ధు లను యాత్రకు అనుమతించరు. కాగా తొలిపూజ జ్యేష్ఠ పౌర్ణమి జూన్ 29న జరుగు తుంది. యాత్రికుల భద్రత కోసం పరిపాలనా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లను ప్రారంభించింది.

## ఓటు హక్కుపై ఎన్నికల ఒత్తిడి ఉండకూడదు

మొదటి పేజి తరువాయి

సవరణ ప్రక్రియలో కొన్ని లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా బెంగాల్లో కొత్త నిబంధనలు పెట్టడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. పాత జాబితాలో ఉన్నవారు కొత్తగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని గతంలో ఎన్నికల సంఘం చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ ప్రక్రియలో పొరపాట్లు జరిగే అవకాశం ఉన్నందున ఫిర్యాదుల పరిష్కారానికి పటిష్టమైన వ్యవస్థ ఉండాలని న్యాయమూర్తులు సూచించారు. వేల సంఖ్యలో పత్రాలను పరిశీలించేటప్పుడు తప్పులు దొర్లడం సహజమని కోర్టు పేర్కొంది. బాధితుల ఫిర్యాదులను వినడానికి బలమైన యంత్రాంగం అవసరమని స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో జరగనున్నాయి. మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. ఈ లోపు ఓటర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

### భీమిలి పాలిటెక్నిక్ కళాశాలలో'
## నారీ శక్తి' పై అవగాహన కార్యక్రమం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 'నారీ శక్తి' అనే అంశంపై సోమవారం ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సాధికారతపై చురుకైన చర్చల ద్వారా విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించడం ప్రధాన లక్ష్యం గా చెప్పారు. నారీ శక్తి వందన్ అధినియం, 2023 (మహిళా రిజర్వేషన్ బిల్లు) తక్షణ అమలుపై అవగాహన కల్పించడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభావవం తమైన మహిళా సంక్షేమ పథకాలను ఈ చర్చల్లో ఏకీకృతం చేయడం ముఖ్యం గా చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.మురళీ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# మహిళా రిజర్వేషన్ల బిల్లుతో నవశకం

మొదటి పేజి తరువాయి

మంత్రుల వరకు ఎంతోమందికి పదవులు కట్టబెట్టామని గుర్తుచేశారు. పంచాయతీరాజ్ నుంచి పార్లమెంట్ వరకు మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సి ఉందని నొక్కి చెప్పారుభారత మహిళలు ఎంతో శక్తిమంతులని, వారు చట్టసభల్లోకి వస్తే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని ఆకాంక్షించారు. నాలుగు దశాబ్దాలుగా మహిళా కోటాపై చర్చ సాగుతున్నదని, అయినప్పటికీ.. ఎలాంటి ముందడగు పడలేదని, తమ ప్రభుత్వం చొరవ తీసుకుని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టనుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారుమహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకమైన బిల్లు అని, 2029 లోపు బిల్లు ఆమోదం పొందాల్సి ఉందని వెల్లడించారు. గతంలో నివాసాలు, షాపులు, వాహనాలు, భూములు పురుషుల పేర్లపైనే ఉండేవని, అదంతా సహజమనే భావన సమాజంలో ఉండేదని గుర్తుచేశారు. కానీ, తమ ప్రభుత్వం సరికొత్త విధానాలకు నాంది పలికిందని, దీనిలో భాగంగానే పీఎం ఆవాస్ యోజన పేరిట ఇచ్చే ఇండ్లకు మహిళల పేరుపైనే పట్టా ఇస్తున్నామని వివరించారుమహిళా సాధికారత కోసం కేంద్రం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని వెల్లడించారు. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే, నవ భారత నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. సమ సమాజ నిర్మాణానికి మహిళా రిజర్వేషన్లు పునాది వేస్తాయని తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని ఆకాంక్షించారుచట్టసభల్లో మహిళలు స్వరం మరింత బలంగా వినపడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయమనేది కేవలం ఒక నినాదం కాదని, అది పని సంస్కృతిలో భాగం కావాలని పేర్కొన్నారు. రాజకీయ వ్యవస్థలో సమతుల్యత తీసుకువచ్చేందుకు, మహిళల రిజర్వేషన్లు దోహదం చేస్తాయని వివరించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేలా బిల్లు ఉంటుందన్నారు. సమావేశంలో కేంద్ర మంత్రి అన్నపూర్ణదేవి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కోసం అటవీ చట్టాలను సరళీకరించండి

మొదటి పేజి తరువాయి

ఒకేసారి అనుమతి ఇచ్చే విధానాన్ని కూడా అమలు చేయాలన్నారు. అలాగే ఒకసారి రిజిస్ట్రేషన్ చేయిరచుకురటే జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా చూడాలన్నారు. డీరెగ్యులేషన్ ఫేజ్–2 ఈ నెలాఖరులోగా అమలులోకి వచ్చేలా చూడాలని, ఇరదుకుగాను ఆర్డినెన్సులు కూడా తీసుకురావాలని సూచిరచారు. దరఖాస్తు నురచి అనుమతుల వరకు అరతా ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. అనంతరం కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పాండ్రిక్ మాట్లాడుతూ తాము చేసిన ప్రతిపాదనలకన్నా రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు మెరుగ్గాఉన్నాయంటూ అభినందించారు. డీరెగ్యులైజేషన్ ఫేజ్–3పై జూన్ నురచి దృష్టి పెడతామని ఆయన చెప్పారు. ఈ విధానాల్లో ఏఐకి పెద్దపీట వేయాలని చంద్రబాబు ఆయనకు సూచిరచారు.. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ శాఖల్లో అమలు చేస్తున్న విధానాలపై పవర్‌పాయిరట్ ప్రజెరటేషన్ సమర్పిరచారు. సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోర్టులపై పోరు

మొదటి పేజి తరువాయి

షరీఫ్ సోమవారం ప్రకటించారు. చట్టవిరుద్ధ డిమాండ్లు మానుకుంటే చర్చలకు సిద్ధం ఇరాన్‌తాజాగా రెండో దఫా చర్చలకు తాము సిద్ధంగానే వున్నామని ఇరాన్ ప్రకటించింది. అమెరికా చట్టవిరుద్ధమైన డిమాండ్లు చేయరాదని, తాము చెప్పే షరతులను వినాలని అలా జరిగినపుడు చర్చలకు తాము సుముఖమేనని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలి తెలిపారు. ఇరాన్ శక్తి సామర్థ్యాలేమిటో అమెరికాకు తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. హార్ముజ్ జలసంధి ఇరాన్ ప్రాదేశిక జలాల్లో వుందని, ఆ జలాలపై తమ హక్కును కాపాడుకుంటామని అన్నారు. శాంతి చర్చలకు ఇరాన్ కట్టుబడి వుందని, అదే సమయంలో అవసరమైతే సైనిక చర్యలకు కూడా సంసిద్ధంగా వున్నామని స్పష్టం చేశారు. అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు జరపాలని, హార్ముజ్‌ను తెరిచి పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చైనా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆసియాన్ సహా పలు దేశాలు కోరుతున్నాయి. తాజా పరిణామాలతో మళ్ళీ చమురు ధరలు భగ్గుమన్నాయి. ట్రంప్ హెచ్చరికల నేపథ్యం లో బ్యారెల్ చమురు ధర వంద డాలర్లు దాటింది. సంయమనం పాటించాలి చైనాఅన్ని పక్షాలు సంయమనం పాటించాలని చైనా సోమవారం కోరింది. హార్మ్యాజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ స్పందిస్తూ, తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాలకు సంబంధిత పక్షాలన్నీ కట్టుబడి వుండాలని కోరారు.

## దివిస్ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన ర్యాలీ




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మండలంలోని చిప్పాడ దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్, కంపెనీ డైరెక్టర్ దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి. రమణ మరియు 600 మంది ఉద్యోగులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చీ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న దివిస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ ప్రెసిడెంట్ డా. ప్రమోద్ మాట్లాడుతూ ఆటిజం అనేది ఒక సంక్లిష్టమైన నాడీ సంబంధిత అభివృద్ధి లోపమని, ఇది ప్రధానంగా జన్యుపరమైన కారకాలు, మెదడు అభివృద్ధిలో తేడాలు మరియు పర్యావరణ ప్రభావాల కలయిక వల్ల సంభవిస్తుందని చెప్పారు. 60–90 శాతం కేసులలో జన్యువులు పాత్ర పోషిస్తుండగా, గర్భధారణ సమయంలో ఎదురయ్యే సమస్యలు కూడా ఒక కారణంగా ఉండవచ్చని తెలిపారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది బాల్యంలోనే ప్రారంభమయ్యే ఒక మానసిక రుగ్మత. దీనికి రోగ నిర్ధారణ అవసరమని, ఇలాంటి పిల్లలతో పనిచేసే శ్రేయ ఫౌండేషన్ కార్యదర్శులు ఉషా దేవి మరియు సుదీష తెలిపారు. ఆటిజం లక్షణాలను సులభంగా గుర్తించడం ద్వారా, తల్లిదండ్రులు బాధితులకు చిన్నతనం నుంచే అవసరమైన మద్దతును అందించగలరని, అలాగే సంభాషణ, సామాజిక సంబంధాలలో ఇబ్బందులు, దేనిపైనా ఆసక్తి లేకపోవడం మరియు పునరావృత ప్రవర్తనలతో కూడిన ఆటిజం లేదా ఆస్పెర్గర్ సిండ్రోమ్‌ను ఎదుర్కోవడంలో వారికి అండగా నిలబడగలరని వారు తెలిపారు. అంతర్జాతీయంగా ఆటిజం మాసంగా గుర్తించబడిన ఏప్రిల్ నెలలో, సమాజంలో ఆటిజంపై అవగాహన కల్పించడం, ఈ సమస్యతో బాధపడుతున్న వారిని సమాజంలో భాగం చేయడం మరియు సానుకూల ఆలోచనలతో ఆమోద భావాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో, ప్రతి సంవత్సరం దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో తాము ఒక అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు దివిస్ ల్యాబ్స్ జనరల్ మేనేజర్లు వై.ఎస్.కోటేశ్వర రావు మరియు ప్రద్యుమ్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ ఉద్యోగులు మరియు ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు, ఆటిజం ఉన్న పిల్లలతో సహా, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సామాన్య భక్తులకు సజావుగా దర్శనం: గంటా

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం సామాన్య భక్తులకు సజావుగా స్వామివారి నిజరూప దర్శనం జరిగేలా చూడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఆయన చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉత్సవ నిర్వహణను ప్రభుత్వం ప్రతిష్టాకరంగా తీసుకుని ఈనెల 15 వ తేదీ నాటికే ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించిందని చెప్పారు. గత ఏడాది చందనోత్సవం నాడు చోటు చేసుకున్న దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా మంత్రుల కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోందని తెలిపారు. సాధారణ రోజుల్లో స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సంఖ్యతో పోల్చుకుంటే చందనోత్సవం, గిరి ప్రదక్షిణ రోజుల్లో కనీసం 10 రెట్లు ఎక్కువ మంది వస్తారని వెల్లడించారు. ఆ సంఖ్యకు తగ్గట్టు సౌకర్యాలు కల్పించడం యంత్రాంగానికి అతి పెద్ద సవాలన్నారు. ఈసారి చందనోత్సవానికి పూర్తి స్థాయి ఈఓ ఉన్న కారణంగా ఉత్సవం మరింత సమర్థంగా జరుగుతుందని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం ఇచ్చిన నియమావళిని స్వామి దర్శనానికి వచ్చే భక్తులు విధిగా పాటించాలన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్లాట్ లలో దర్శనాలు చేసుకుని, మిగిలిన భక్తులకు ఇబ్బంది కలిగించకుండా సహకరించాలని కోరారు.

ఏర్పాట్లను సమీక్షించిన గంటా

ఈనెల 20 న జరగనున్న చందనోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. క్యూ లైన్లు, మంచినీటి సౌకర్యం, రవాణా, ప్రసాదాలు, పార్కింగ్ తదితర అంశాల గురించి ఈఓ జె. వెంకట్రావు వివరించారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్లలో జారీ చేస్తున్న టికెట్లు.. వాటి స్లాట్ వివరాలు తెలియజేశారు.



చందనం అరగదీత

చందనోత్సవాన్ని పురస్కరించుకుని గంటా శ్రీనివాసరావు సింహాచలం ఆలయంలో చందనం చెక్కను అరగదీశారు. సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న అనంతరం సంప్రదాయ దుస్తులలో ఆయన గంధపు చెక్కను అరగదీశారు. సంవత్సమంతా చందనంతో నిండి ఉండే నృసింహ స్వామి ఒక్క చందనోత్సవం రోజున మాత్రానే నిజరూప దర్శనమిస్తారు. ఈ ఉత్సవం అనంతరం స్వామి వారిని కప్పడానికి చందనాన్ని సిద్ధం చేసే క్రమంలో సోమవారం నుంచి గంధం అరగతీత ప్రారంభించారు. ఈఓ జె. వెంకట్రావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, గాదు వెంకటప్పడు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా మెగా యూత్ ఫోర్స్ విస్తరణకు
## ప్రతి ఒక్క మెగా అభిమాని కృషి చేయాలి



(ప్రజాస్వామ్యం)విజయనగరం : స్థానిక విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరున్న జీఎస్ఆర్ హోటల్ లో నేషనల్ మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ శ్రీ ఏడిద బాబీ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారుమెగా యూత్ ఫోర్స్ మీటింగ్ లో విజయనగరం జిల్లా మెగా అభిమానుల సమక్షంలో ఏడిద బాబీకి , సీనియర్ మెగా అభిమా నులకు చిరు సత్కారం చేశారుఈ సందర్భంగామెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ ఏడిద బాబీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మెగా యూత్ ఫోర్స్ ను విస్తరించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారుమెగాస్టార్ చిరంజీవికి ఎంతమంది ఫ్యాన్స్ ఉన్నారో ప్రత్యేకంగా చెప్పల్సిన అవసరం లేదని. చిరం జీవికి డై హార్ట్ ఫాన్స్ ఉన్నారని, అభిమానులంటే చిరంజీవికి కూ డా అంతే ఇష్టమన్నార మెగాస్టార్ చిరంజీవి సినీఇండస్ట్రీలో రికార్డు లకు కేరాఫ్ అడ్రస్ అన్నారు. సినిమాలకు పదేళ్లు దూరంగా ఉన్నా ఏ మాత్రం క్రేజ్ తగ్గని స్టార్ చిరంజీవి మాత్రమేనన్నారు సిని మా ల్లోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ చిరంజీవి మెగాస్టారే అన్నారుఆయన మదర్ థెరిస్సా స్ఫూర్తితో 1998 నుండి ట్రస్ట్? ద్వారా రక్తదానం, నేత్రదానం సేవలు అందించారన్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ చిత్రపరిశ్రమ కార్మికుల్ని ఆదుకోవ డం కోసం సీసీసీ సంస్థను ఏర్పాటు చేసి విరాళాలు సేకరించి సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారుమెగాస్టార్ చిరంజీవి జీవితం యువతకు, కష్టపడే తత్వానికి ఒక గొప్ప స్ఫూర్తి అన్నారు. మెగా స్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకునిప్రతి ఒక్కరూ సేవా దృక్ప థాన్ని అలవర్చుకోవాలని సూచించారుఈకార్యక్రమం లో విజ యనగరం గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం పాలకొండ ప్రాంతాల నుండి మెగా ఫ్యామిలీ అభిమానులకు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

## మంచి మాటలే ఆణిముత్యాలు



ప్రజాస్వామ్యం ,విజయనగరం మంచి మాటలు ఆచరణీయ మైనవిని ,మహనీయుల సూక్తులు ఆణిముత్యాలు వంటివని, వాటిని విలువ కట్టలేమని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవ స్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు .జిల్లా కేంద్రానికి చెందిన వర్ధమాన రచయిత యడ్ల శ్రీనివాస రావు రాయగా తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రచురించిన మహ నీయుల సూక్తులు పుస్తకాన్ని కొత్త అగ్రహా రంలో గల గీతాంజలి పాఠశాలలో ఆవిష్కరించి మాట్లాడుతూ వెలిగే దీపమే ఇతర దీపాలను వెలిగించినట్లు ,నిరంతరం నేర్చు కునే వారే ఇతరులకు జ్ఞానాన్ని అందించగలరని ,నువ్వు ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే ,విజయం పది అడుగులు ముందుకు వస్తుందని రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన మంచి మాటలు ,పుస్తకాలు లేని ఇల్లు మనసు లేని శరీరం వంటిదని విలియం షేక్స్పియర్ చెప్పిన మాటలు ,వినడానికి కఠినంగా ఉన్నా నీ గురించి వాస్తవాలు చెప్పే వారి సలహాలు మాత్రమే తీసుకోవాలని మోక్షగుండం విశ్వే శ్వరయ్య చెప్పిన మాటలు ,విలువైన మాటలు చెప్పే వాళ్ళు దొర కడం మన అదృష్టం ,అవి విలువైన మాటలు అని తెలుసుకోక పోవడం దురదృష్టమని స్వామి వివేకానంద చెప్పిన మాటలు సైనికునికి తుపాకీ ,కవికి భాష ఆయుధాలని గోర్కి చెప్పిన మాటలు విలువ కట్టలేని ఈ పుస్తకావిష్కరణలో శ్రీ బాలాజీ టెక్స్టైల్ మార్కెట్ పూర్వ అధ్యక్షులు పులిపాటి రామా రావు,పుస్తక రచయిత యడ్ల శ్రీనివాసరావు ,ప్రముఖ రచయిత కాగుపాటి నారాయ ణమూర్తి , పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాసరావు,ప్రముఖ సైకాలజిస్ట్ శంబాన ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి మార్కెట్ కమిటీ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఉత్తరాంధ్ర దళిత నాయకు లు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తగరపువలస ఎలక్ట్రికల్ ఏఈ బొట్ట రవి, రెండో వార్డు మాజీ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టిడిపి పార్టీ మూడో వార్డ్ అధ్యక్షులు గోలగాని నరేంద్ర ప్రముఖ అంబేద్కర్ వాది గోడి నాగేశ్వరరావు, సుజాత దంపతులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోడి నాగేశ్వరరావు బుద్ధవందనం తో సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ బొట్టా రవి మాట్లాడుతూ విభిన్న కులాలు విభిన్న మతాలు గల సువిసాల భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. పిమ్మట స్వర్గీయ ఉండ్రు శ్రీనివాసరావు, స్వర్గీయ ఉండ్రు పార్వతి గార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గోడి నాగేశ్వరరావు, గోడి సుజాత వారి కుమార్తెలు డాక్టర్ గోడి సంఘమిత్ర, గోడి శ్రీ మిత్ర, గోడి సుమిత్ర గార్ల ఆర్థిక సహాయంతో గత సంవత్సరం 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు.

### నేడు ఘనంగా డాక్టర్ బి.ఆర్.
## అంబేద్కర్ జయంతి వేడుకలు



**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి**

ప్రజాస్వామ్యంపార్వతీపురం, ఏప్రిల్ 13 : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 135వ జయంతి మహోత్సవాలను నేడు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 09.00 గంటలకు, స్థానిక జిల్లా ఆసుపత్రి జంక్షన్ (మెయిన్ రోడ్, పార్వతీపురం) వద్ద ఉన్న అంబేద్కర్ గారి విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు షెడ్యూల్డ్ కులాల నాయకులచే పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఉదయం 10.00 గం.ల నుండి పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్. హాల్‌లో జయంతి సభ నిర్వహించబడు తుందని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

### ఉపాధి హామీ చట్టాన్ని
## పకడ్బందీగా అమలు చేయాలి

**.మహాత్మా గాంధీ పేరుతోనే కొనసాగించాలి**



ప్రజాస్వామ్యం /పాచిపెంట ఏప్రిల్ 13: ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి .200 రోజులు పనులు కల్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాచిపెంట మండల కేంద్రంలో ఎంపీడీవో బి వి జె పాత్ర గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుర్రు రామారావు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తుంగలో తొక్కే విధంగా చట్టాన్ని మార్చేసి నిర్వీరి చేసే కుట్రలో భాగమే మహాత్మా గాంధీ పేరును తొలగించారని అన్నారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షణం మీద రాలేదని ప్రజలు పాతికేళ్ల పోరాటాల ఫలితంగా 2005లో ఉపాధి హామీ చట్టం వచ్చిందని. అటువంటి ప్రతిష్టాత్మకమైనటువంటి చట్టాన్ని ప్రభుత్వం ఈ విధంగా నిర్వీర్యం చేయడం సరికాదని ఉపాధి హామీ చట్టం వలన పేద రైతులు వ్యవసాయ కూలీలు ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు వలసల నివారణ జరిగిందని ఇప్పుడు మరలా వలసలు పోయి దిక్కులేని బతుకులు బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.పని చేసిన చోట మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్న పట్టించుకోలేదని రకరకాల పేస్ యాప్ల కళ్ళు సంబంధించినటువంటి యాప్ల పేరుతో కాలయాపన చేస్తూ కూలీలకు ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందని వెంటనే ఈ పద్ధతులు మార్చి పాత పద్ధతుల్లో ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొర్ర శ్రీనివాసరావు సుబ్బారావు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కొర్ర కళ్యాణ్ గన్నెల భీమ్ రావు సూకురు లక్ష్మణరావు తోపాటు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

### వెలుగు కార్యాలయం వద్ద వి ఓ ఎ లు ధర్నా




భీమునిపట్నం ప్రజాస్వామ్యం ఎ పి వెలుగు వి ఓ ఎ ( యానిమేటర్స్ ) ఉద్యోగుల సంఘం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జోన్ అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఐక్యంగా పోరాడడం తప్ప వేరే మార్గం లేదన్నారు ఐక్యంగా పోరాడడం వల్లనే అంగన్వాడీ లు, ఆశా కార్యకర్త లు ఎన్నో హక్కులను సాధించుకున్నారని గుర్తు చేశారు. అదే పోరాట పటిమ కనబరచాలని స్పష్టం చేశారు.స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు గా ఉండి, డ్వాక్రా సంఘాల ద్వారా ఏళ్ల తరబడి పొదుపు, రుణ సదుపాయం కార్యకలాపాల్లో పాల్గొంటున్న వి ఓ ఎ ల సమస్యల పరిష్కారానికిప్రభుత్వం చొరవ చూపాలన్నరు బ్యాంక్ లింకేజీ ద్వారా వచ్చే రుణాల ద్వారా వ్యవసాయ రంగంలో ను, చేతి వృత్తుల ద్వారా ను వి ఓ ఎ లు వారి కుటుంబాలను అతి కష్టం మీద పోషించు కుంటున్నారని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రూ 10 లక్షల వరకు వడ్డీ రాయితీని అమలు చేయాలన్నారు. అభయ హస్తం కట్టిన వారికి 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పింఛను ఇవ్వాలన్నారు. లేకుంటే వడ్డీ తో సహా డబ్బులు తిరిగి ఇవ్వాలన్నారు. స్వావలంబన, మహిళా మార్టు ల పేరుతో వి ఓ ఎ ల నుంచి వసూలు చేసిన డబ్బులు తిరిగి వారికి ఇవ్వాలన్నారు.3 నెలల బకాయి జీతాలు చెల్లించాలన్నారు మొబైల్ , సిమ్ కార్డులు ఇచ్చి రీ ఛార్జ్ చేయించాలన్నారురూ 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను వర్తింప జేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు పి సూర్య నారాయణ, ఎ పి వెలుగు వి ఓ ఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సి ఐ టి యు) మండల కమిటీ అధ్యక్షులు కె జయ దేవి, కార్యదర్శి కె లక్ష్మి,కోశాధికారి కె వెంకట లక్ష్మి,సభ్యులు యు పార్వతి,పి వెంకట లక్ష్మి తది తరులు పాల్గొన్నారు

# మీ ప్రేమ, అభిమానానికి నా హృదయంలో ఎప్పటికీ స్థానం

**--తాత గారి పేరుతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు సంతృప్తి ఇచ్చింది**
**- సీఎం గారు ఇచ్చిన అవకాశంతో**
**నియోజకవర్గ, జిల్లా అభివృద్ధికి శాయశక్తుల కృషి**
**-వైభవంగా మంత్రి కొండపల్లి జన్మదిన వేడుకలు**
**-నియోజకవర్గ, జిల్లా నుంచి భారీగా**
**తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు.**





ప్రజాస్వామ్యం /గజపతినగరం : మీ ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి నా హృదయంలో ఎప్పటికీ స్థానం ఉంటుంది.. పార్టీతో పాటు మీ అందరి ఆదరాభిమానాలు పొందుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రి కొండపల్లి పుట్టిన రోజు వేడుకలు సోమవారం గజపతినగరంలోని బెల్లాన కన్వెన్షన్‌లో అట్టహాసంగా జరిగాయి. ముందుగా మంత్రి రామతీర్థం, విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం గజపతినగరం చేరుకున్నారు. మంత్రికి పార్టీ కార్యకర్తలు ఎక్స్‌కవేటర్ నుంచి పూల వర్షం కురిపించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ వేడుకల్లో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ తాత గారు పైడితల్లి నాయుడు గారి పేరుమీద గజపతినగరం హాస్పటల్లో ఉచిత మంచినీటి ఆర్వో ప్లాంట్ ప్రారంభించినందుకు సంతృప్తిగా ఉందన్నారు. పుట్టిన రోజు వేడుకల నేపథ్యంలో ఊరంతా పసుపు మయం చేశారని.. మీ అభిమానం వెలకట్టలేనిది అని.. అయితే ఇంత ఆడంబరాలు వద్దని కార్యకర్తలకు హితవు పలికారు. మీరంతా ఆర్థికంగా ఎదగాలన్నదే తమ అభిమతం అని మంత్రి తెలిపారు. మీరు చూపించిన ప్రేమ, ఆదరాభిమానాలు నా హృదయంలో ఎప్పటకి నిలిచి ఉంటాయని.. మీ ఆశీస్సులే నాకు కొండత రక్ష అని.. మీరిచ్చిన ఈ ధైర్యంతోనే భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లగలనన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని నియోజకవర్గాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేలా శాయశక్తులా పనిచేస్తానని మీకు మాట ఇస్తున్నానని కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. కార్యకర్తలు, పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి కట్ చేశారు. ఎమ్మెల్యేలు శ్రీమతి అతిథి విజయలక్ష్మి, శ్రీమతి లోకం నాగమాధవి, బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ ఆర్.వి. యస్. కె. కె. రంగారావు ( బేబినాయన), ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ శ్రీ కర్రోతు బంగార్రాజు మంత్రి పుట్టిన రోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గజపతినగరం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలు, డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు, జిల్లా, నియోజకవర్గంలోని అధికారులు కూడా మంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వీయ గణనపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం / విజయనగరం: రాబోయే సెన్సస్-2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30, 2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా https://se.census.gov.in అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామం మరియు వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుండి 20 మందికి ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆయన సూచించారుఅదేవిధంగా, సమాజంలోని ప్రముఖ వ్యక్తులు మరియు ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

**-జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి- ఆర్టికల్ 275(1) కింద 2026-27 వార్షిక ప్రణాళికపై సమీక్ష**
**గిరిజన సంఘాలు, అధికారులతో ముఖాముఖి**





పార్వతీపురం ఐటిడిఏ 'గిరిమిత్ర' హాల్లో ప్రత్యేక సమావేశం

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 13 : గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్య రంగాల బలోపేతమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ గిరిమిత్ర హాల్‌లో ఆర్టికల్ 275(1) కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 'పర్ స్పెక్టివ్ యాక్షన్ ప్లాన్' రూపకల్పనపై గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు జిల్లా స్థాయి అధికారులతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజన గ్రామాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే ఈ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం, రక్షిత మంచినీటి సరఫరా, విద్యుదీకరణ మరియు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశానికి హాజరైన గిరిజన సంఘాల నేతలు సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి అవకాశాలు మరియు ఆరోగ్య కేంద్రాల పటిష్టతపై వారు విన్నవించారు. ప్రతిపాదించిన పనులన్నింటినీ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తులు పెండింగ్ లో ఉండకూడదు

**పిజిఆర్ఎస్ ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి-అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 13: పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండకూడదని,తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత తో కలసి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి వ్యవప్రయాశాలతో బాధితులు వారి సమస్యలు చెప్పుకోవడానికి మన దగ్గరకు వస్తారని, అటువంటి వారి పట్ల మానవతా దృక్పధంతో మెలగాలని, వారి సమస్యను ప్రశాంతంగా విని పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించార ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అధికారులు సమీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే క్లియర్ చేయాలని, అదే విధంగా కొత్తగా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు పిజిఆర్ఎస్ వ్యవస్థపై ప్రజలకు మరింత అవగాహన పెంచితే మరిన్ని సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం అధికారులు సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారరెవిన్యూ క్లినిక్ లో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్ తో కలిసి రెవిన్యూ వినతులు స్వీకరించారు.మొత్తం 70 వినతులు, పిజిఆర్ఎస్ కు 56, రెవిన్యూ 14 అందాయి ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు



### భోగాపురం వరకు మెట్రో
### ఐటీ సెజ్ కు అనుసంధానించాలి

**ఎండీ రామకృష్ణారెడ్డితో గంటా**



విశాఖపట్నం, ప్రజాస్వామ్యం రుషికొండ ఐటీ సెజ్ కు మెట్రో సేవలు అందించాలని.. భోగాపురం వరకూ పొడిగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. విశాఖ వచ్చిన మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని మెట్రో గురించి చర్చించారు. కొమ్మాది వరకు ప్రతిపాదించిన మెట్రో ను భోగాపురం వరకు పొడిగిస్తే ఎయిర్ పోర్టు యూజర్స్ కు ఉపయోగపడడంతో పాటు ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని గంటా అభిప్రాయపడ్డారు. రోడ్డు సౌకర్యం సహా మెట్రో కూడా అందుబాటులో ఉంటే విశాఖ నుంచి భోగాపురం వెళ్లే ప్రయాణికులు రాకపోకలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. రుషికొండలో కాగ్నిజెంట్, యాక్సెంచర్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలు ఏర్పాటు కానుండడంతో మెట్రో లైన్ ను ఆ ప్రాంతానికి అనుసంధానిస్తే ఐటీ ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. విశాఖలో 4 కారిడార్ల కింద మొత్తం 76.90 కిలో మీటర్ల మెట్రోను ప్రతిపాదించినట్టు రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మొదటిదశలో రూ. 11,498 కోట్లతో 46.23 కిలో మీటర్ల లైన్ నిర్మిస్తున్నామన్నారు. సుమారు 100 ఎకరాల భూ సేకరణ కోసం రూ. 882 కోట్లు వెచ్చిస్తున్నామని తెలియజేశారు. నేషనల్ హైవే మీదుగా 10 ఫ్లయ్ ఓవర్లు నిర్మించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు అధిగమించవచ్చని చెప్పారు.

### విశ్వవిద్యాలయ వ్యాసరచన
### పోటీలలో అవంతి విద్యార్థి ప్రతిభ



తగరపువలస,ప్రజాస్వామ్యం విశ్వవిద్యాలయ వ్యాసరచన పోటీలలో అవంతి విద్యార్థి ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందింది. విజయనగరం జె.ఎన్.టీ.యూ గురజాడ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలలో తగరపువలస, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్ విభాగములో ప్రథమ సంవత్సరం చదువుతున్న శృతి కుమారి పాదే ప్రథమ బహుమతి కి ఎంపిక చేసినారు. ఈ సందర్భంగా అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్స్ డా. బి మురళీకృష్ణ, విభాగాధిపతి పులి శ్రీలక్ష్మి , డైరెక్టర్లు డా. ఏ. చంద్రశేఖర్, ఎస్.విశ్వ ప్రసాద్, గొండు చిన్నయ్య తదితరులు శృతి కుమారి పాదేకి అభినందనలు తెలియచేశారు.



ఫాలోవర్స్ కోసం గ్లామర్...

## డబ్బు కోసం కొత్త స్టైల్

విష్ణుప్రియ తీరుపై విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సూర్యరావుపేట సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.సోషల్ మీడియాలో పాపులారిటీ సంపాదించడం ఒకెత్తయితే, దానిని క్యాష్ చేసుకోవడం మరో ఎత్తు. అయితే, డబ్బు కోసం సినీ సెలబ్రిటీలు ఎంచుకుంటున్న కొన్ని మార్గాలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. తాజాగా ప్రముఖ యాంకర్ విష్ణుప్రియ తన గ్లామర్ వీడియోల కోసం 'సబ్స్క్రిప్షన్' పద్ధతిని ప్రవేశపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యువతను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆమెపై ఏకంగా క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆశ్రయించడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి .గ్లామర్ డోస్.. ఇప్పుడు పెయిడ్ కంటెంట్:యాంకర్ విష్ణుప్రియ అంటే బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితమే. తన చలాకీతనంతో అందరినీ ఆకట్టుకునే ఈ భామ, గత కొంతకాలంగా సోషల్ మీడియాలో గ్లామర్ డోస్‌ను భారీగా పెంచేసింది. అయితే కేవలం ఫొటోలు, వీడియోలతో సరిపెట్టకుండా, తన గ్లామర్ ప్రదర్శనలను చూడాలంటే డబ్బులు చెల్లించి సబ్స్క్రిప్షన్ తీసుకోవాలంటూ ఇన్ స్టాగ్రామ్‌లో ప్రచారం చేయడం మొదలుపెట్టింది. గతంలోనే బెట్టింగ్ యాప్స్ వివాదంలో చిక్కుకున్న ఈమె, ఇప్పుడు ఇలా నేరుగా తన ప్రైవేట్ వీడియోల కోసం నగదు వసూలు చేయడం నెటిజన్లను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోందిపోలీసుల గడప తొక్కిన ఏఐఎస్ఎఫ్:విష్ణుప్రియ తీరుపై విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ ఆధ్వర్యంలో నాయకులు సూర్యరావుపేట సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక సెలబ్రిటీలు సమాజానికి ఆదర్శంగా ఉండాలి కానీ, ఇలా డబ్బుల కోసం కక్కుర్తి పడి యువతను పక్కదోవ పట్టించడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు, అశ్లీలతను ప్రోత్సహిస్తున్న ఆమె ఇన్ స్టాగ్రామ్ ఖాతాను వెంటనే బ్లాక్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారుడబ్బు కోసం ఏ దారైనా ఓకేనా?డబ్బు సంపాదించడానికి ఎన్నో గౌరవప్రదమైన మార్గాలు ఉన్నాయని, కానీ ఇలా శరీరాన్ని ఎరగా వేసి సంపాదించడం సంప్రదాయ విరుద్ధమని విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి వచ్చాక, చాలామంది సెలబ్రిటీలు తమకంటూ సొంత పేజీలు పెట్టుకుని ఆదాయం పొందుతున్నారు. అయితే విష్ణుప్రియ ఎంచుకున్న 'సబ్స్క్రిప్షన్' మోడల్ కేవలం సొంత లాభం కోసం యువతను పెడదోవ పట్టిస్తుందని, ఇది సమాజంపై చెడు ప్రభావాన్ని చూపుతుందని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విషయంలో యాంకర్ తీరును నెటిజన్లు కూడా సోషల్ మీడియా వేదికగా ఏకిపారేస్తున్నారుబాధ్యత ఎవరిది?: సెలబ్రిటీల ప్రవర్తన ఎప్పుడూ పబ్లిక్ డొమైన్‌లో ఉంటుంది కాబట్టి, వారు చేసే ప్రతి పనికీ జవాబుదారీగా ఉండాలి. ఒకప్పుడు అందరినీ నవ్వించిన యాంకర్, ఇప్పుడు ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం బాధాకరమని ఆమె అభిమానులు సైతం పెదవి విరుస్తున్నారు. మరి ఈ క్రిమినల్ కేసుపై సైబర్ క్రైమ్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఈ ఆరోపణలపై విష్ణుప్రియ ఎలా స్పందిస్తుంది? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సోషల్ మీడియాలో హద్దులు దాటుతున్న గ్లామర్ ప్రదర్శనలకు ఇకనైనా బ్రేక్ పడుతుందో లేదో వేచి చూడాలి.

డెకాయిట్.. రెమ్యూనరేషన్ పై మృణాల్

## ఊహించని కామెంట్.. గెస్ చేయలేదు కదా!



"తక్కువ రెమ్యూనరేషన్‌తో రెండు సినిమాలు (తెలుగు, హిందీ) చేసిన ఫీలింగ్ కలిగింది" అంటూ ఆమె సరదాగా వ్యాఖ్యానించింది. దర్శకుడు షానియల్ పనితీరుపై కూడా ఆమె ప్రశంసల వర్షం కురిపించిందిమృణాల్ ఠాకూర్ అంటే ఇప్పుడు టాలీవుడ్‌లో ఒక క్రేజీ పేరు. 'సీతారామం' నుంచి 'ఫ్యామిలీ స్టార్' వరకు ఆమె చేసిన పాత్రలు తెలుగు ప్రేక్షకులకు ఆమెను సొంత ఇంటి అమ్మాయిలా మార్చేశాయి. అయితే, తాజాగా అడివి శేష్‌తో కలిసి నటించిన 'డెకాయిట్' సినిమా కోసం మృణాల్ తీసుకున్న రెమ్యూనరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. భారీ డిమాండ్ ఉన్నప్పటికీ, ఈ సినిమా కోసం ఆమె చేసిన త్యాగం విని అంతా షాక్ అవుతున్నారు. ఆ అసలు విషయం ఏంటో మీరే చూడండి.కథ కోసం తగ్గించుకున్న పారితోషికంసాధారణంగా ఒక హిట్ పడితే చాలు హీరోయిన్లు రెమ్యూనరేషన్ పెంచేస్తారు. కానీ మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించింది. 'డెకాయిట్' సినిమా కథ వినగానే ఆమెకు బాగా నచ్చేసిందట. అయితే మేకర్స్ బడ్జెట్ పరిమితులు ఉండటంతో, తన మార్కెట్ ప్రైస్ కంటే తక్కువ పారితోషికానికే ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు, తన కెరీర్‌లోనే ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 149 రోజుల కాల్ షీట్స్ ఇచ్చి మేకర్స్‌కు పూర్తి సహకారం అందించింది. కేవలం డబ్బు కోసం కాకుండా, మంచి పాత్ర కోసం ఆమె తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రశంసలు కురుస్తున్నాయిరిస్కీ స్టంట్స్.. అంబులెన్స్ డ్రైవింగ్ఈ సినిమాలో మృణాల్ 'సరస్వతి' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటించింది. ఈ పాత్ర కోసం ఆమె కేవలం గ్లామర్ కే పరిమితం కాకుండా రిస్కీ స్టంట్స్ కూడా చేసింది. ముఖ్యంగా అంబులెన్స్‌ను హై స్పీడ్‌లో డ్రైవ్ చేసే సీన్స్ ఆమెకు పెద్ద సవాల్‌గా నిలిచాయట. ఇక ఆ వాహనానికి హ్యాండ్ బ్రేక్ లేకపోయినా, ప్రాణాలకు తెగించి మరి ఆ సీన్స్ లో నటించింది. ఛేజింగ్ సీన్స్, డ్రైవింగ్ సన్నివేశాల్లో మృణాల్ పెర్ఫార్మెన్స్ చూస్తే ఆమె ఈ సినిమా కోసం ఎంత కష్టపడిందో అర్థమవుతుంది. అందుకే ఈ పాత్ర తనకో కొత్త పాఠం నేర్పిందని ఆమె చెబుతోంబురదకు బదులు చాక్లెట్.. మేకర్స్ కేరింగ్‌షూటింగ్ సమయంలో చిత్ర యూనిట్ మృణాల్‌ను చాలా జాగ్రత్తగా చూసుకున్నారట. ఒక సీన్‌లో ఆమె బురదలో పడి నటించాల్సి ఉండగా, మేకర్స్ ఆమె ఫేస్ పాడవకూడదని బురదకు బదులుగా చాక్లెట్‌ను ఉపయోగించారట. ఇక ఇలాంటి చిన్న చిన్న విషయాల్లో కూడా యూనిట్ చూపించిన కేరింగ్ తనకు ఎంతో నచ్చిందని మృణాల్ మురిసిపోయింది. "తక్కువ రెమ్యూనరేషన్‌తో రెండు సినిమాలు (తెలుగు, హిందీ) చేసిన ఫీలింగ్ కలిగింది" అంటూ ఆమె సరదాగా వ్యాఖ్యానించింది. దర్శకుడు షానియల్ పనితీరుపై కూడా ఆమె ప్రశంసల వర్షం కురిపించిందిసక్సెస్ బాటలో డెకాయిట్ఈ నెల 10న విడుదలైన 'డెకాయిట్' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అడివి శేష్ 'హరి' పాత్రలో, మృణాల్ 'సరస్వతి' పాత్రలో పోటీపడి నటించారు. అసలు వీరిద్దరూ డెకాయిట్స్‌గా ఎందుకు మారాల్సి వచ్చింది? అనే ఆసక్తికరమైన పాయింట్‌తో సాగే ఈ లవ్ స్టోరీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. మంచి సినిమా చేయాలనే తపనతో రెమ్యూనరేషన్ పక్కన పెట్టి మృణాల్ చేసిన ఈ ప్రయోగం ఫలించింది. ఇక తెలుగు ప్రేక్షకులు తనను 'తెలుగు అమ్మాయి'గా స్వీకరించడం తనకెంతో గర్వంగా ఉందని చెబుతూ మృణాల్ తన ఆనందాన్ని పంచుకుంది.




## ఎట్టకేలకు ఎల్లమ్మకు ముహూర్తం!

వివిధ షోల్లో ఇచ్చిన స్టేజ్ ప్రెజెన్స్ , ఎనర్జీ ఆయనను ఒక మంచి నటుడిగా నిలబెడతాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.సంగీత దర్శకులు నటులుగా మారడం కొత్తేం కాదు. ఈ నేపథ్యంలో రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఎప్పుడు వెండితెరపై కనిపిస్తారా? అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. తాజాగా -బలగం- సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. -బలగం- ఫేం వేణు ఎల్లండి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. వాస్తవానికి ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ ప్రారంభం కావాలి. అనివార్య కారణాలతో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు -ఎల్లమ్మ- ఈ నెల మూడో వారం నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ వార్తతో డీఎస్పీ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ సినిమాతో దేవి శ్రీ ప్రసాద్ తొలిసారి పూర్తి స్థాయిలో మేకప్ వేసుకోబోతున్నారు. గతంలో కొన్ని సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో మెరిసినా? ఒక కథానాయకుడిగా ఆయన కెరీర్‌కు ఇది అత్యంత కీలకమైన మలుపు. వేణు యెల్దండి తన మార్కు ఎమోషన్స్ , సహజత్వంతో కూడిన కథను సిద్ధం చేసాడు. -ఎల్లమ్మ- అనే టైటిల్ వినడానికి రొటీన్ గా అనిపించినా? ఇదో పవర్‌ఫుల్ కంటెంట్ ఉన్న చిత్ర. గ్రామీణ నేపథ్యాన్ని ప్రతిబింబించేలా ఉండటం సినిమాపై అంచనాలను పెంచుతోంది. సంగీతం-నటన అనేవి రెండు భిన్నమైన ప్రక్రియలు. అయినా డీఎస్పీ ఈ చిత్రానికి రెండు రకాలుగానూ బాధ్యత లు తీసుకోవడం విశేషం. కెమెరాను ఫేస్ చేయడం దేవి శ్రీకి కొత్తేం కాదువివిధ షోల్లో ఇచ్చిన స్టేజ్ ప్రెజెన్స్ , ఎనర్జీ ఆయనను ఒక మంచి నటుడిగా నిలబెడతాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. వేణు యెల్దండి స్క్రిప్ట్ వర్క్ విషయంలో చాలా కాలం పాటు శ్రమించి దేవి శ్రీ ప్రసాద్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయేలా పాత్రను తీర్చిదిద్దారు. ఈ నెల మూడో వారం నుంచి ప్రారంభమయ్యే తొలి షెడ్యూల్‌లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. వేణు యెల్దండి -బలగం- చిత్రంతో మట్టి వాసన కలిగిన కథలకు బాక్సాఫీస్ వద్ద ఎంతటి ఆదరణ ఉంటుందో నిరూపించారుఈ నేపథ్యంలో -ఎల్లమ్మ- కూడా అదే తరహాలో గుండెకు హత్తుకునేలా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సినిమాతో మరో క్లాసిక్ హిట్ ఇస్తాడని ప్రేక్షకులు సహా నిర్మాత దిల్ రాజు అంతే విశ్వశిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ హీరోగా మారడం అనేది టాలీవుడ్‌లో ఒక పెద్ద సాహసంగానే చెప్పాలి. సంగీత ప్రపంచంలో రారాజుగా వెలుగొం దుతున్న ఆయన నటుడిగా ప్రేక్షకుల హృదయాలను ఎలా గెలుచుకుంటారో చూడాలి. ఈ నెల మూడో వారం నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రయాణం డీఎస్పీ కెరీర్‌లో ఒక కొత్త అధ్యాయానికి నాంది కానుంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రానున్నాయి.

తిరువీర్ 'పాపం ప్రతాప్'..

## ఇంట్రెస్టింగ్ కథలా ఉందే!




టాలీవుడ్ యంగ్ హీరో తిరువీర్ నటిస్తున్న తాజా చిత్రం పాపం ప్రతాప్ ట్రైలర్ రీసెంట్ గా విడుదలై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తిస్తోంది. విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, ఈసారి ఓ గ్రామీణ నేపథ్యంలో సాగే ఎమోషనల్ కామెడీ కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.పాపం ప్రతాప్ సినిమా కథ 1998 కాలంలో గోదావరి ప్రాంతం నేపథ్యంగా సాగుతుంది. సాధారణ యువకుడు ప్రతాప్ పెళ్లి చేసుకుని సంతోషంగా జీవితం మొదలుపెడతాడు. అయితే పెళ్లి అయిన కొద్ది రోజులకే అతని భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడం కథలో కీలక మలుపు. ఈ సంఘటన తర్వాత ప్రతాప్ ఎదుర్కొనే ఇబ్బందులు, ఊరిలో జరిగిన చర్చలు, అతని జీవితంలో వచ్చే అనుకోని పరిణామాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా కనిపిస్తున్నాయి.ట్రైలర్ బట్టి చూస్తే, ఒక సాధారణ మనిషి జీవితంలో జరిగే వింత సంఘటనలను ఎంటర్టైన్మెంట్ తో కలిపి చూపించడమే కాకుండా, లోపల ఒక భావోద్వేగ అంశాన్ని కూడా దర్శకుడు అందంగా మలిచినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'ఒక అమ్మాయి ఇల్లు వదిలి వెళ్లిందంటే అబ్బాయి తప్పు చేశాడని అడుగుతారు.. కానీ ఆ అబ్బాయికి ఏం జరిగిందని ఎవరూ అడగరు' అనే డైలాగ్ ప్రేక్షకులను ఆలోచింపజేస్తోందిదర్శకుడు ఎస్.పీ దుర్గా నరేష్ చిత్రాన్ని గ్రామీణ వాతావరణానికి దగ్గరగా, సహజమైన పాత్రలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. కామెడీ, భావోద్వేగం మధ్య సరైన బ్యాలెన్స్ క్రియేట్ చేయడంలో ఆయన విజయం సాధించినట్లు కనిపిస్తోంది. హీరోగా తిరువీర్ తన సహజమైన నటనతో మరోసారి ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. అమాయకత్వం, భావోద్వేగం, కన్ఫ్యూజన్ అన్నీ మిక్స్ అయిన పాత్రలో ఆయన నటన ట్రైలర్ లో హైలైట్ గా నిలిచిందికథానాయికగా నటిస్తున్న పాయల్ రాధాకృష్ణ పాత్ర కూడా ఆసక్తికరంగా కనిపిస్తోంది. ఆమె పాత్రలో ఉన్న మిస్టరీ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## స్పీడ్ పెంచిన కయాదు లోహార్.. లైనప్ అదుర్స్!



2021 లోనే తన కెరియర్ ను మొదలుపెట్టిన కాయాదు లోహర్ 2025లో వచ్చిన డ్రాగన్ సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చింది .ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ భాషతో సంబంధం లేకుండా.. వివిధ భాషలలో వరుస అవకాశాలు అందుకుంటూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా భాషతో పట్టింపు లేకుండా కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు ఆదరిస్తున్న సమయంలో అటు సెలబ్రిటీలు కూడా మంచి ఓరియెంటెడ్ కథలతో పాన్ ఇండియా స్టేటస్ ను సొంతం చేసుకుంటూ ఉండడం గమనార్హం. ఈ క్రమంలోనే మోడల్ గా తన కెరీర్ ను మొదలుపెట్టి.. ఆ తర్వాత కన్నడ చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయమై ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారింది కాయాదు లోహర్నాలుగేళ్లకే స్టార్ స్టేటస్2021 లోనే తన కెరియర్ ను మొదలుపెట్టిన కాయాదు లోహర్ 2025లో వచ్చిన డ్రాగన్ సినిమాతో లైమ్ లైట్ లోకి వచ్చింది . అంటే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకోవడానికి సుమారుగా నాలుగు సంవత్సరాల సమయం పట్టింది అనడంలో సందేహం లేదు. అయితే అలా తక్కువ సమయంలోనే పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె ఇప్పుడు పల్లి చట్టంబి అనే మలయాళం చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టోవినో థామస్, కాయాదు లోహార్ జంటగా డిజోజోస్ ఆంటోనీ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఏప్రిల్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా ఇప్పుడు మంచి సక్సెస్ అందుకోవడంతో ఈమె తదుపరి సినిమాల జాబితా సోషల్ మీడియాలో వైరల్ గా మారిందివరుస సినిమాలతో బిజీగా మారిన కాయాదు లోహార్.ఈ మధ్యకాలంలో ఆకట్టుకునే వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె.. అందులో భాగంగానే దుల్కర్ సల్మాన్ తో ఐ యామ్ గేమ్ , నానితో ది ప్యారడైజ్, జీవి ప్రకాష్ కుమార్ తో ఇమ్మోర్టల్ , అధర్వతో ఇదయం మురళి, నివిన్ పౌలీ తారం తో పాటు ఎస్టీఆర్ 49 చిత్రాలు కూడా ఈమె చేతిలో ఉన్నాయి ..ఇక ఇప్పుడు ఇలా వరుస సినిమాలతో తెలుగు, తమిళ్, మలయాళం భాషలలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. అంటే సౌత్ సినీ పరిశ్రమలో అత్యంత డిమాండ్ ఉన్న నటీమణులలో ఒకరిగా ఈమె పేరు సొంతం చేసుకుంటుంది. ఏది ఏమైనా కాయాదు లోహర్ ఎలా మార్చుకుంటుందో చూడాలికాయాదు లోహర్ కెరియర్..2000 ఏప్రిల్ 11వ తేదీన అస్సాం తేజ్ పూర్ లో జన్మించిన ఈమె మోడల్ గా తన కెరీర్ ను మొదలుపెట్టి..కాంపిటీషన్ విజేతగా నిలిచింది.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022